ప్రజాశక్తి
శుక్రవారం 3 నవంబర్ 2023

పాత వస్తువులతో బారికేడ్స్

అనంతపురం : స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం బోధనేతర సిబ్బంది పాడైపోయిన ఇనుప వస్తువులతో 10 బారికేడ్స్‌ను రూపకల్పన చేశారు. వీటిని ఉపకులపతి జి.రంగజనార్ధన మెకానికల్ విభాగం వర్క్‌షాపులో బారికేడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ వర్క్‌షాపులోని పాత మెటీరియల్‌తో బారికేడ్లను తయారు చేశారని వివరించారు. బారికేడ్లను కళాశాలలోని వివిధ గేట్ల వద్ద ఉంచనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మెకానికల్ వర్క్‌షాపు ఇన్‌ఛార్జి, బోధనేతర సిబ్బందిని విసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, బి.దుర్గాప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, భువనవిజయ, బి.చంద్రమోహన్ రెడ్డి, ప్రశాంతి, కళ్యాణి రాధా, మెకానికల్ వర్క్‌షాపు ఇన్‌ఛార్జి ఓంప్రకాష్, టి.బాల నరసయ్య, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, కె.ఎఫ్.భారతి, ఎం.రామశేఖరరెడ్డి, దిలీప్‌కుమార్, అజిత, సెక్యూరిటీ హెడ్స్ వెంకటేష్, ఖాసీం, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు వింటూ..భరోసానిస్తూ..!

సమస్యలను వింటూ... విజ్ఞాపనలను అందకుంటూ... భరోసానందిస్తూ... సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర కొనసాగుతోంది. బుధవారం నాడు తాడిపత్రిలో ప్రవేశించిన యాత్ర రాత్రికి గుత్తికి చేరింది. గురువారం ఉదయం అక్కడి నుంచి ప్రారంభమైన యాత్ర పామిడి మీదుగా అనంతపురానికి మధ్యాహ్నానికి చేరుకుంది. అక్కడ బైపాస్‌లోని తపోవనంలో సిపిఎం నగర నాయకులు యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైకు ర్యాలీ ముందురాగా ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర వారి వెంట సాగింది. టవర్‌క్లాక్ వద్ద నుంచి పెద్దఎత్తున ప్రజలు రావడంతో అక్కడి నుంచి ప్రదర్శనగా సప్తగిరి సర్కిల్ మీదుగా బహిరంగ సభా ప్రదేశం నగర పాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. డప్పుల ప్రదర్శనతో సాగిన ప్రదర్శన అందరిలోనూ ఉత్సహాన్ని నింపింది. అనంతపురం నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ, హిందూపురం మీదుగా రాత్రికి పుట్టపర్తికి చేరుకుంది. ఈ ప్రాంతాల్లోనూ యాత్ర బృందానికి ఘనస్వాగతం లభించింది.

- చైతన్యభరితంగా సాగుతున్న ప్రజారక్షణభేరియాత్ర
- రెండో రోజు అనంత, సత్యసాయి జిల్లాలో సాగిన యాత్ర
- అడుగడుగునా ఘనస్వాగతం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, పెనుకొండ, హిందూపురం

సిపిఎం ప్రజారక్షణ భేరి బృందానికి పెద్దఎత్తునే విజ్ఞాపనలు అందుతున్నాయి. పామిడి ప్రాంతంలో రైతు సమస్యలు రాగా, అనంతపురం నగరంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్సు, అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అందజేశారు. ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని భగత్‌సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. హమాలీ వర్కర్స్‌కు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. అనంతపురం నగరంలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలివ్వాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. పెనుకొండ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేదలు వినతిపత్రం అందజేశారు. రొద్దం మండలం కోగిర, శ్యాపురం, కంబాలపల్లి తదితర గ్రామాలకు చెందిన సాగుదారులు పట్టాలు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

అనంతపురంలో ప్రజారక్షణ భేరియాత్రకు స్వాగతం పలుకుతున్న సిపిఎం శ్రేణులు

కరువు కనిపించడం లేదా
సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం.ఎ.గఫూర్

రాయలసీమ జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నా కనీస సమీక్షలు చేసే మంత్రులు కూడా కరువయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ విమర్శించారు. పంటలు ఎండిపోయి ఉపాధి లేక ఈప్రాంతం నుంచి వలసలు పోతున్నా పట్టించుకునే నాథుడు లేకుండాపోయారని విచారం వ్యక్తం చేశారు. ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేనలకు కుర్చీల కోట్లాట తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదని చెప్పారు. అందుకే సిపిఎం ప్రజా రక్షణ యాత్ర ద్వారా ప్రజా సమస్యలను అజెండాలోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కరువు మండలాల ప్రకటనలో అనేక మండలాలను మినహాయించడం సరైంది కాదని అన్నారు. ఒకే వాతావరణ పరిస్థితులున్నా మండలాలను కరువు మండలాల నుంచి ఎందుకు మినహాయించారో తెలియదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర నాయకురాలు నాగవేణి మాట్లాడుతూ పెనుకొండలో పేదలు ఇళ్ల స్థలాలను కొండగుట్టల్లో వేసుకున్నా అధికారులు తొలగించడాన్ని తప్పుబట్టారు. పెద్దలకు వందల ఎకరాలు కట్టబెట్టే పాలకులు పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వడానికి సిద్ధపడటం లేదని విమర్శించారు. రాష్ట్ర కమిట సభ్యులు దయా రమాదేవి మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయకుండా బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. వైసిపి, టిడిపి, జనసేనలు దానితో అంటగాగుతున్నాయని విమర్శించారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని వైసిపి అధికారంలోకి వచ్చాక విస్మరించిందని సిపిఎం రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు విమర్శించారు. విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్రరాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ మోసం చేశారని సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు తెలిపారు. పరిశ్రమల పేరుతో సాగుభూములను తీసుకుని రైతులను మోసం చేశారు తప్పా ఒక్క పరిశ్రమా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణయ్య, వి.రాంభూపాల్, రాష్ట్ర నాయకులు నాగవేణి, సీనియర్ నాయకులు జి.ఓబుళు, సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, అనంతపురం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప, బాలరంగయ్య, సిపిఎం అనంతపురం నగర కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, సిపిఎం నాయకులు సావిత్రి, దిల్‌షాద్, శ్రీసత్యసాయి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.పెద్దన్న, నాయకులు జంగాలపల్లి పెద్దన్న, జెడ్పీ శ్రీనివాసులు, కౌలురైతు సంఘం జిల్లా కన్వీనర్ కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు

సమస్యలపై వినతిపత్రాలు అందిస్తున్న కార్మికులు

ఇళ్ల స్థలాలు, సాగుపట్టాల కోసం పోరాటం
ఎం.ఇంతియాజ్, సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి.

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పేదలకు ఇళ్ల స్థలాలు... సాగు రైతులకు భూములు దక్కే వరకు వారికి అండగా పోరాటాలను ఉదతం చేస్తామని సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. సత్యసాయి జిల్లాలో 5000 మందికి ఇళ్ల స్థలాలు కావాలని పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఊళ్లు నిర్మిస్తున్నామని చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పేదలుకన్పించడం లేదాని ప్రశ్నించారు. పరిశ్రమల పేరుతో సాగుభూములను తీసుకుని రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారందరి పక్షాన సిపిఎం పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు.

కార్మిక చట్టాలను అమలు చేయండి: గఫూర్

నియోజకవర్గం పరిధిలో ఉన్న పారిశ్రామికవాడలో కార్మిక చట్టాలను అమలు చేసి, కార్మికులను ఆదుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ డిమాండ్ చేశారు. హిందూపురంలో బిపిఎల్ షోరూం వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. హిందూపురం పారిశ్రామికవాడలో కార్మిక చట్టాలు అమలుకాలేదన్నారు. కనీసవేతనాలు, పనిగంటలు జాడలేదన్నారు. లేపాక్షి మండలం కొండూరు వద్ద దళితులకు చెందిన 145 ఎకరాల భూమిని ఒక బిజెపి నేత అక్రమంగా అధికారులకు ముడుపు ఇచ్చి రాత్రికిరాత్రే రికార్డులను మార్చుకుని ఆక్రమించుకున్నా అధికార, ప్రతిపక్షాల నాయకులు నోరుమెదపలేదన్నారు. చిలమత్తూరు మండలంలో పరిశ్రమల కోసం భూములను తీసుకుని వెంచర్లు వేసి బహిరంగంగా అమ్ముతున్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

గఫూర్ | కృష్ణయ్య | ప్రభాకర్‌రెడ్డి | రమాదేవి | ఉమా మహేశ్వరరావు | ఓబులు | ఇంతియాజ్

పాలకులకు పట్టని గో(గూ)డు..!

- గూడు చెదిరి..గుండె పగిలి..!
- ఇళ్లు కూల్చడంతో రోడ్డున పడ్డ పేదలు
- నిలువనీడలేని స్థితిలో కల్లూరు బాధితులు

ఇళ్లు కూల్చేయడంతో ఆరుబయటనే పిల్లలతో కలసి భోజనం చేస్తున్న కుటుంబం

ఇళ్లు లేక... ఎక్కడికి వెళ్లాలో తెలియకి చిన్నారితో కలిసి కన్నీటి పర్యవంతం అవుతున్న మహిళ

రెక్కల కష్టం చేస్తే తప్పా రోజుగడవని జీవనం వారిది. ప్రతి రోజూ పనికి వెళ్తేనే పూటగడిచే పరిస్థితి. పాలకులు, ప్రభుత్వాల వివక్షకు గురైన దళిత, గిరిజన పేదలు వారంతా. ఇలాంటి పేదలపై ప్రభుత్వం, అధికారులు కక్షగట్టారు. రెక్కల కష్టంతో ప్రభుత్వ స్థలంలో ఉండేందుకు ఏర్పాటు చేసుకున్న నివాసాలను అధికారులు జెసిబిలతో కూల్చిపడేశారు. బుధవారం వేకువజామున గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో అధికారులు సాగించిన కూల్చివేతల దమనకాండ 200 పేద కుటుంబాల్లో చీకట్లను నింపింది. నిలువనీడలేక పిల్లాపాపలు, వృద్ధులు, మహిళలు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వారంతా నిలువనీడలేక రోడ్డున పడ్డారు. ఎటు వెళ్లాలో పాలుపోక.. ఏమి చేయాలో దిక్కుతోచక కన్నీటి కష్టంతో బిక్కుబిక్కు మంటున్నారు. ఎవరిని కదిలించినా కన్నీరే సమాధానంగా వస్తోంది. ఎవరెళ్లినా 'సారూ మాకు న్యాయం చేయండి.. ఉండేందుకు కాసింత జాగా ఇప్పించండి'... అంటూ వేడుకుంటున్నారు.

ప్రజాశక్తి-గార్లదిన్నె

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో పది సంవత్సరాలుగా నిర్మించుకున్న గుడిసెలను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే అధికారులు కూల్చివేశారు. అక్కడ నివసిస్తున్న బుడగ జంగం తెగకు చెందిన నిరుపేదలంతా ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో పడ్డారు. బుధవారం ఉదయం నుంచి వారంతా ఆరబయటనే ఉంటున్నారు. గురువారం నాడు కూడా కూల్చివేసిన నివాసాల వద్దనే గడిపారు. ఉదయం కాలకృత్యాలు కూడా తీర్చుకునేందుకు కూడా అవకాశం లేక మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు. కనీస కూర్చేనేందుకు స్థలం లేక పిల్లలు ఎండ వేడిమిక సతమతం అయ్యారు. రాత్రికి చలికి జాగరణ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇళ్లు కూల్చేయడంతో నిండు గర్భిణి అయిన కూతురితో దిక్కుతోచని స్థితిలో ఉన్న మహిళ

రోడ్డున పడ్డాం...

రోజు కష్టం చేసుకుంటూ జీవనం సాగించే జీవితం మాది. నాలుగేళ్ల క్రితం కల్లూరు గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. బుధవారం నాడు ఉన్నఫలంగా అధికారులు వచ్చి తమ గుడిసెలను కూల్చివేశారు. ఇంట్లోని సామగ్రి మొత్తం నాశనం అయ్యింది. నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం వారితో కలిసి గోడకింద ఉన్న నీడతో తలదాచుకుంటున్నాం.

అంజలి, బాధితురాలు

వచ్చేసరికి కూల్చిపారేశారు..

ఊరూరా తిరిగి సర్కస్ చేసుకుని జీవనం సాగించే జీవనం మాది. ప్రతి రోజూ సర్కస్ నిర్వహించేందుకు ఏదో ఒక ప్రాంతానికి వెళ్లాల్సిందే. బుధవారం ఉదయం కూడా భార్యా పిల్లలతో కలిసి సర్కస్ చేయడానికి పక్క గ్రామాలకు వెళ్లాం. మధ్యాహ్నం వచ్చే సరిగా మా నివాసాలు అన్నీ కూలిపోయాయి. ఏడుగురి చిన్న పిల్లలతో రాత్రంతా చలికి ఆరుబయటనే ఉన్నాం.

సురేష్, కృష్ణ, శివన్న, బాధితులు.

30 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నాం..

30 సంవత్సరాలుగా కల్లూరులోని ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్నాం. ఆవులు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ప్రస్తుతం నివసిస్తున్న చోటనే రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్నాయి. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జెసిబిలతో కూల్చివేశారు. ఇదేమిటని అడిగితే కనీసం అధికారులు స్పందించలేదు. ఇంట్లో సామగ్రిని తీసుకుంటామని అడిగినా వినకుండా కూల్చేశారు. నిలువనీడను కూల్చేస్తే తామెక్కడ ఉండాలి.

లక్ష్మీదేవి, బాధితురాలు.

పాఠశాలను సందర్శించిన టాస్క్‌ఫోర్స్ టీం

గుత్తి : పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం సందర్శించింది. జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్‌ల్యాబ్‌ల వినియోగంపై పరిశీలనలో భాగంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళి, స్టేట్ అబ్జర్వర్లు జాకీర్, రమేష్, వెంకట్, జిల్లా సైన్స్ మాజీ అధికారి ఆనంద భాస్కర్‌రెడ్డి, తదితరులు పాఠశాలను సందర్శించి సైన్సు, సోషల్, గణితం ల్యాబ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుభాన్, ఉపాధ్యాయులు దేశాయ్ నాగరాజు, నాగమణి, అన్వర్ ఖాన్, శ్రీరామరెడ్డి, రఘువీరా, శేషాద్రి, పులికొండ, సరిత, సుధారాణి, నందకిషోర్, ప్రతాప్, కరిమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతల మెప్పుకోసమే పేదల గుడిసెల తొలగింపు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వైసిపి నేతల మెప్పుకోసమే గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించారని గుడిసెలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ ధ్వజమెత్తారు. కల్లూరులో పేదల గుడిసెలు తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం నగరంలోని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. విషయం తెలుసుకున్న అసిస్టెంట్ కమిషన్ ఆదిశేషనాయుడు అక్కడి నుంచి వెళ్లిపోయారు. నాయకులు, కార్యకర్తలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు సర్దిచెప్పారు. దీంతో అక్కడే బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూముల్లో వేసుకున్న గుడిసెలు తొలగించామని ప్రకటించిన ఆదిశేషునాయుడుకు అదే సర్వే నెంబర్‌లో 32 ఎకరాలు ఆక్రమణకు గురైన విషయం కనిపించడం లేదా.. అని ప్రశ్నించారు. కల్లూరు గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన బోర్డులో 2007 నుంచి 17.5 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు వాసుకున్న విషయాన్ని మన్నన చేసుకోవాలన్నారు. వాటిని తొలగించకుండా పేదలు వేసుకున్న గుడిసెలు కూల్చివేయడం వెనుక ఎంత వాటా ఉందని ప్రశ్నించారు. ఆలయ ధర్మకర్తగా చలామణి అవుతున్న వైసిపి నాయకులు కూల్చివేసిన గుడిసెల పక్కనే 1.5 ఎకరాల భూమిని ఆక్రమించుకుని ప్లాట్స్ వేసి అమ్ముకుంటున్న విషయం సహాయ కమిషనర్‌కు కనిపించడం లేదా.. అన్నారు. ఇందుకు ఎంత ముట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషనర్ ఎక్కడున్నా కార్యాలయానికి వచ్చి సమాధానం చెప్పాలని సిపిఎం నేతలు పట్టుబట్టారు. పోలీసు అధికారులు, దేవాదాయ శాఖ కార్యాలయం సిబ్బందితో పలుమార్లు చర్చలు జరిపి నేడు అసిస్టెంట్ కమిషనర్‌తో కలిపించి మాట్లాడిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.నాగేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు తరిమెల నాగరాజు, వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, క్రిష్ణమూర్తి, భాస్కర్, మండల కార్యదర్శి చెన్నారెడ్డి, మండల నాయకులు నల్లప్ప, శంకర, ఓబులేసు, రాముడు, లక్ష్మీదేవి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఎసి కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఎం

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

భూ సేకరణలో రైతులకు న్యాయం చేయాలి
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు వినతి

బెలుగుప్ప : భూ సేకరణ విషయంలో తమకు న్యాయమైన పరిహారం అందించి ఆదుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుధారాణికి రైతులు విన్నవించారు. మండల పరిధిలోని గంగవరం అంకంపల్లి దుద్దేకుంట కోనంపల్లి గ్రామానికి చెందిన రైతులు జీడిపల్లి రిజర్వాయర్ పంప్‌హౌస్‌ల నిర్మాణాలకు భూ సేకరణ, భూసేకరణ ధరలపై గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుధారాణి మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ పంప్‌హౌస్‌ల నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా ప్రభుత్వం ఒక ఎకరాకు రూ.5.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకూ రైతులకు చెల్లిస్తామన్నారు. ఇందుకు రైతులు మాట్లాడుతూ ఒక ఎకరానికి రూ.14 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ పరిహారం అందించాలని కోరారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే సబ్‌స్టేషన్లలో భూమి ఇచ్చిన రైతుల పిల్లలకు ఒక్కొక్కరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్.కుళ్లాయప్ప, స్పెషల్ సర్వేయర్ డి.కోటేశ్వరరావు, రైతులు విష్ణువర్ధన్‌రెడ్డి, విజయకృష్ణ, సోమనాథ్, తిప్పేస్వామి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, ఎర్రమ్మ, నారాయణస్వామి, సురేష్‌రెడ్డి, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మిరప పంట పరిశీలన

గుంతకల్లు రూరల్ : హార్టికల్చర్ కమిషనరేట్ ఆదేశాల మేరకు గుంతకల్లు మండలంలో సాగు చేసిన మిరప పంటను హార్టికల్చర్ ఎపిడి ఫజల్ నిస్సాబేగం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మిరప పంటకు ఎండుతెగులు, తెల్లదోమ, తామర నల్లి వంటి కీటకాలు ఆశించి పంటను దెబ్బతీస్తున్నాయన్నారు. కాగా రైతు సోదరులు రసాయన ఎరువులను వాడకం అవసరానికి మించి ఉండకూడదన్నారు. అదేవిధంగా సేంద్రీయ ఎరువుల పాత్ర ప్రధానంగా ఈ ఎరువులు ఉపయోగించడం వల్ల పెట్టుబడి శ్రమ తగ్గడంతో పాటు పంటలను తెగులు నుండి కీటకాల నుంచి రక్షించుకునే అధిక దిగబడి తీసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఎఒ మిత్రవిందాదేవి, ఎంపిఇఒ నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో వృద్ధుడి మృతి

స్నేహలత ఆసుపత్రి ముందు ఆందోళన

ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న మృతుడి బంధవులు, (ఇన్‌సెట్‌లో) మృతిచెందిన మద్దిలేటి

ప్రజాశక్తి-అనంతపురం

మూడు రోజులుగా చికిత్స తీసుకుంటున్న చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన మద్దిలేటి (63) వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడని స్నేహలత ఆసుపత్రి ముందు బంధువులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మృతుడి బంధువులు మాట్లాడుతూ మదిలేటి మూడేళ్లుగా కిడ్నీ సంబంధిత వైద్యులు డాక్టర్ హరీష్ వద్ద వైద్యం తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే మూడు రోజులుగా మద్దిలేటి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో డయాలసిస్ కోసం స్నేహలత ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గురువారం తన తండ్రి చనిపోయాడని కుమారుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పరిస్థితి విషమించడంతో వైద్యులు సకాలంలో అందుబాటులో లేకపోగా, ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోగా చికిత్స కోసం ఇంటి వద్దకు వెళ్లి వైద్యులను తీసుకొచ్చానని వాపోయాడు. చికిత్స మొదలు పెట్టిన 15 నిమిషాల్లో ప్రాణాలు వదిలాడని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే మద్దిలేటి మృతిచెందాడని వాపోయారు. వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్యశాఖ అధికారిణి దేవి ఆసుపత్రికి చేరుకుని విచారించారు. మృతిపై వివరాలు తెలుసుకునేందుకు నిజనిర్ధారణ కమిటీని వేస్తున్నట్లు తెలిపారు. మృతుడి బంధువుల ఆరోపణ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పిదాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్డియాక్ అరెస్ట్ జరిగింది..

మూడు రోజులుగా వైద్యుడు మద్దిలేటికి తగిన చికిత్స అందిస్తున్నాం. అయితే మల్టిపుల్ కాంప్లికేషన్స్ న్యూరో సంబంధిత సమస్యలు కారణంగా కార్డియాక్ అరెస్టు అయ్యారు.

డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, స్నేహలత ఆసుపత్రి డైరెక్టర్

ప్రజాశక్తి
www.prajasakti.com

మహారాజశ్రీ అనంతపురం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, అనంతపురం
(Mobile Court)
O.S.NO:742/2022

Between:
యమ్.చంద్రశేఖర్ ...వాది
and
పూజారి నారాయణ మరియు 13 మంది ఇతరులు ...ప్రతివాదులు

8,10 మరియు 12 ప్రతివాదులకు నోటీసు

D8:చత్తా శ్రీరాములు, తండ్రి అపరాధి, బండ్లపల్లి పప్పూరు గ్రామం, నార్పల మండలం, అనంతపురం జిల్లా,
D10:చింతా నారాయణ దాస్, తండ్రి రామలింగప్ప, డోర్ నెం:17/395, నీరుగంటి వీధి, పాత ఊరు, అనంతపురం,
D12:అన్నం పెద్ద వెంకటేశ్, తండ్రి వెంకటరాముడు, సిద్దయ్యగుట్ట, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా.

పై దావాలో పై వాది అయిన యమ్.చంద్రశేఖర్ ప్రతివాదులైన మీపై పై దావాను భాగ పరిష్కారం కొరకు దాఖలు చేసినారు. D8 D10, D12 ప్రతివాదులైన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీకు అందనందున పై కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయాలని అర్డరు జారి చేసి పై దావాను మీ హాజరు నిమిత్తము 29/11/2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 29/11/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా:29/11/2023

కె.లక్ష్మణాచారి,
యస్.సురేంద్రాచారి
వాదిపరం న్యాయవాదులు, అనంతపురం

IN THE COURT OF THE HON'BLE ADDl. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.15/2023

Between
Ummadisetty Jayalakshimi Devi ...**Plaintiff**
And
Kasetty Nagalakshmamma and 8 others ...**Defendants**

Notice to Defendants No.6 and 7
Defendent No.6
Smt K.Leelavathi w/o kristaiah D.No.14/618, PRT Street, Dharmavaram Town, Sri Saty sai (Dist).
Defendant No.7
K.Sreenivasulu S/o K.Sanjappa, Kesepalli (villeage) Natpala Mandal, Anantapurmu (Dist), Now Residing at D.No. 14/86 PRT Street, Darmavaram Town, Sri Satyasai (Dist).
ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాదుల హాజరు నిమిత్తం పై కోర్టు నందు 08/11/2023వ తేదికి వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని హాజరై ఏవైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By order of the court)
L.PRABHAKAR REDDY,
Advocate, Ananthapuramu.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY
O.S.No.87/2020

Between
C.Abdul Bhasid age 70 Years, S/o Late C.Mastan Sab Residing Karanam Street, Gotty Mandal, Ananthapur Dist. ...**Plaintiff**
V/S
1.S.Sreenivasulu (Died by L.Rs
2.S.Lakshmi Devi W/o Late Sreenivasulu
3.S.Chinna Kullayappa, S/o S. Sreenivasulu
4.S.Lakshmi Devi D/o Late Sreenivasulu ...**Defendants**

Summons To Defendant
S.Sreenivasulu Died by L.Rs, 2.S.Lakshmi Devi W/o Late Sreenivasulu, 3.S.Chinna Kullayappa, S/o S. Sreenivasulu, 4.S.Lakshmi Devi D/o S.Sreenivasulu, 2,3,4 Defendant/Resident Tadipatri (V & M), Old Bustand, Ananthapur Dist,
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమత్తం 10/11/2023వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గాని కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో పై కేసు మీ పరోక్షమన తీర్మానించెదరు.

(By order of the court)
B.JAYARAMI REDDY,
Advocate, Gooty.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY
I.A.No.340/2020 in O.S.No.87/2020

Between
C.Abdul Bhasid age 70 Years, S/o Late C.Mastan Sab Residing Karanam Street, Gotty Mandal, Ananthapur Dist. ...**Plaintiff**
V/S
1.S.Sreenivasulu (Died by L.Rs
2.S.Lakshmi Devi W/o Late Sreenivasulu
3.S.Chinna Kullayappa, S/o S. Sreenivasulu
4.S.Lakshmi Devi D/o S. Sreenivasulu ...**Defendants**

Summons To Defendant
S.Sreenivasulu Died by L.Rs, 2.S.Lakshmi Devi W/o Late Sreenivasulu, 3.S.Chinna Kullayappa, S/o S. Sreenivasulu, 4.S.Lakshmi Devi D/o S.Sreenivasulu, 2,3,4 Defendant/Resident Tadipatri (V & M), Old Bustand, Ananthapur Dist,
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమత్తం 10/11/2023వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గాని కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో పై కేసు మీ పరోక్షమన తీర్మానించెదరు.

(By order of the court)
B.JAYARAMI REDDY,
Advocate, Gooty.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
S.O.P 4/2023

Between
వి.రమణారెడ్డి Died is L.Rs
1) వి.నాగేశ్వరమ్మ (భార్య)
2) భుమిరెడ్డి సరిత (కూతురు)
3) వి.హెచ్.లలిత (కూతురు)
4) వి.రాయల్ రెడ్డి (కుమారుడు)
5) వి.వేదవతి (కూతురు) ...వాదులు
V/S
Nil ...ప్రతివాది

బహిరంగ ప్రకటన
ఇందు మూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా స్వర్గీయ రమణా రెడ్డి S/o నారాయణ రెడ్డి అను అతను జీవించి ఉన్నపుడు తనకు రావాల్సిన అప్పును పులికొండ అను వ్యక్తి నుంచి రాబట్టుకొనుటకు సదరు రమణా రెడ్డి రాజశ్రీ గుంతకల్లు సివిల్ జడ్జి గారి కోర్టు నందు O.S.No.87/2017 in E.P.No. 27/2019 నందు కేసు వేసి అప్పు మొత్తము కోర్టు ద్వారా పులికొండ జీతము జప్తు చేయడం జరిగింది. అయితే సదరు రమణా రెడ్డి గారు మరణించినందున కోర్టు నందు జమ కాబడిన మొత్తము రమణా రెడ్డి వారసులైన పై తెలిపిన వాదులు కోర్టు నందు S.O.P.4/2023 గా కేసు వేసినారు. ఈ యొక్క కేసు 24.11.2023 తేదీన వాయిదా ఉన్నది. కావున గుంతకల్లు కోర్టులో జమ కాబడిన మొత్తము పై వారసులు తీసుకొనుటకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల 24.11.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొన వచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేదీ:24.11.2023

ఎం.నాగశేషు, అడ్వకేటు
గుంతకల్లు, సెల్ నెం.9000724711.

మద్యం రవాణా కట్టడికి పటిష్ట చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ఇతర రాష్ట్రాల మద్యం, ఇసుక అక్రమ రవాణా కట్టడికి అక్టోబర్‌లో పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో నాటుసారా తయారీ, నిల్వ, అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా ఉంచామన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ పర్యవేక్షణలో సెబ్, పోలీసు బృందాలు గతనెలలో జిల్లాలోకి అక్రమంగా ఇతర రాష్ట్రాల మద్యం రవాణా చేస్తూండటంపై దాడులు నిర్వహించి 24,672 టెట్రా పాకెట్లు, 1,070 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కర్నాటక నుంచి జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వారిపై 192 కేసులు నమోదు చేసి 218 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా కు సంబంధించి 26 కేసులు నమోదు చేసి 26 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న 26 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

నేడు పాత కల్లూరులో 'గడప గడపకూ'

గార్లదిన్నె : మండల పరిధిలోని పాత కల్లూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ విజయ్‌భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వం సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని కోరారు.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.38/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri. Kodiga Pujari Kadiraiah
2) Sri. T.Raju ...**Respondents**

Notice to R-2
R2: Sri. T.Raju S/o T.Peetar, aged 52 years, Hindu, R/o D.No.12-1-95, 7th Cross, Sai Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29/11/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.22/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri. Komala Subhan
2) Sri. Bhogisetty Venkata Sreenivasulu ...**Respondents**

Notice to R-1
R1: Sri. Komala Subhan S/o Komala Dastagiri, aged 25 years, Muslim, General Store, Business, R/o D.No.3-343, 3rd Road, Georgepet, Ananthapuramu.
పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 23/11/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.48/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri. Devarakonda Subramanyam
2) Sri. G. Ravi ...**Respondents**

Notice to R-1
R1: Sri. Devarakonda Subramanyam S/o D.Sreeramulu aged 39 years, Hiondu, Tea Stall Business, R/o D.No.12-4-336, Obuladev Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 23/11/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.45/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri. Tadimarri Jilaan Basha
2) Sri. Kaji Fakrulla Khan ...**Respondents**

Notice to R-1
R1: Sri. Tadimarri Jilaan Basha S/o Tadimarri Shareef aged 50 years, Muslim, Vegitable Business, R/o D.No.19-3-375, Bhavani Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 23/11/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

సవీరా ఆసుపత్రిలో అరుదైన చికిత్స

'సీమ'లో తొలిసారి పెనంబ్రా ఇండిగో యాస్పిరేషన్ సిస్టమ్ చికిత్స
ఒక్కరోజులోనే నయం చేసిన డాక్టర్ మూడే సందీప్

వివరాలను వెల్లడిస్తున్న కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్

ప్రజాశక్తి-అనంతపురం

ఊపిరితిత్తులకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో గడ్డ అడ్డుపడి తీవ్ర అనారోగ్యానికి గురైన రోగికి కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు అత్యాధునిక పద్ధతిలో చికిత్స చేసి తక్షణం ఊరట కల్పించారు. ఆస్పత్రికి చెందిన సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ తెలిపిన వివరాల మేరకు.. 68 ఏళ్ల వ్యక్తికి మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, అనియంత్రిత కొలెస్ట్రాల్, దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధి సమస్యలు ఉన్నాయి. అంతేగాకుండా ఇటీవలే కంటిశుక్లాల శస్త్రచికిత్స కూడా చేశారు. అనంతరం ఊపిరితిత్తుల్లో తీవ్రస్థాయిలో నీరు చేరిందని చెప్పి చికిత్స కోసం కిమ్స్ సవీరా ఆస్పత్రికి పంపారు. రాత్రి 9 గంటల సమయంలో ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారడంతో నాన్ ఇన్వేజివ్ వెంటిలేషన్ పెట్టి తగిన పరీక్షలు చేశామన్నారు. ఇందులో ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో పల్మనరీ ఎంబాలిజం.. అంటే రక్తం గడ్డకట్టిందని, దానివల్ల ఊపిరితిత్తులకు రక్తం తగినంతగా సరఫరా కావట్లేదని గుర్తించామన్నారు. దీని ఫలితంగా ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్ స్థాయి తగ్గిపోయి, రక్తనాళాల్లో రక్తపోటు పెరిగింది. వెంటనే మెకానికల్ థ్రాంబెక్టమీ చేయాలని నిర్ణయించి, పెనంబ్రా ఇండిగో యాస్పిరేషన్ సిస్టమ్ అనే అత్యాధునిక పద్ధతిలో విజయవంతంగా ఆపరేషన్ చేశామన్నారు. ఇది చాలా సరికొత్త పద్ధతి అన్నారు. అంతేగాకుండా రాయలసీమలో దీన్ని ఉపయోగించడం ఇదే మొట్టమొదటిసారి అన్నారు. అయితే మూత్రపిండాల వ్యాధి ఉండటంతో సీనియర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ బదరీనాథ్ ఆధ్వర్యంలో హీమోడయలాసిస్ చేయగా ఒక్కరోజులోనే ఆక్సిజన్ శాచ్యురేషన్ 82 నుంచి 96 శాతానికి చేరుకుందన్నారు. మంచం మీద పడుకుని వెంటిలేటర్ పెడితే తప్ప నిలవలేని స్థితి నుంచి రోగి స్వయంగా నడుచుకుంటూ వెళ్లగలిగే స్థితికి చేరుకున్నట్లు వివరించారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

బెలుగుప్ప : తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. గురువారం మండలంలోని బెలుగుప్ప తండాలో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అంతేగాకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో టిడిపి గెలిచేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపిటిసిలు కంచరాముడు, లక్ష్మీబాయి, నాయకులు లక్ష్మణనాయక్, గోవిందనాయక్, ప్రభాకర్ నాయక్, విజయ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

అనంతపురం : నిత్యసురభి చారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి పేద కుటుంబాలకు నెలకు సరిపడా సరుకులను గురువారం అందించారు. అనంతపురం రూరల్ నరసనాయనకుంట గ్రామంలో అనారోగ్యం కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన రెండు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి నెలకు సరిపడ సరుకులను వారి ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' సమస్యలను పరిష్కరించాలి

పుట్లూరు : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కారం చూపాలని ఎంపిడిఒ ఎంపిడిఒ యోగానందరెడ్డి సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు పరిష్కార స్వభావం మార్గదర్శకాల మేరకు వారి లాగిన్‌లో అప్లోడ్ చేసే విధానంలో అవగాహన కల్పిస్తూ, శాఖల వారీగా పెండింగ్ అర్జీల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం వితరణ

అనంతపురం : నగరంలోని డీఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న సాయిబాబా ఆలయానికి వైసిపి కోఆప్షన్ సభ్యులు జి.లక్ష్మీరెడ్డి వైకుంఠ రథాన్ని గురువారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితాన్ని కోరుతూ అంతిమ సంస్కారాలకు ఎవరికీ ఇబ్బందులు రాకుండా తమ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు, మిత్రుల సహకారంతో ప్రోత్సాహంతో వైకుంఠ రథాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు జయచంద్రనాయుడు, గంగిరెడ్డి, లక్ష్మీరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాల్తూరు బస్సు సర్వీసును ప్రారంభించాలని వినతి

ఉరవకొండ : ఉరవకొండ నుంచి బళ్లారి (వయా పాల్తూరు, రూపనగుడి మీదుగా) బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ ఎపి ప్రజారవాణా మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును వైసిపి యువనేత వై.భీమ్‌రెడ్డి గురువారం విజయవాడలో కలిసి విన్నవించారు. ముందుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా కర్ణాటక- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అంతర్రాష్ట్ర రవాణా అగ్రిమెంటు రెన్యూవల్ కానందుకు ఉరవకొండ నుంచి బళ్లారి (వయా పాల్తూరు, రూపనగుడి మీదుగా) బస్సు సర్వీసులను నిలిపివేశారన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చొరవతో అంతర్రాష్ట్ర రవాణా అగ్రిమెంటు రెన్యూవల్ చేయించారన్నారు. కావున వెంటనే ఉరవకొండ-బళ్లారి బస్సు సర్వీసులు ప్రారంభించాలని కోరారు. ఇందుకు ఆర్టీసీ ఎండి స్పందిస్తూ అంతర్రాష్ట్ర అగ్రిమెంటు ప్రభుత్వ ఆమోదం కోసం వెళ్లిందని, ఆమోదం పొందిన వెంటనే బస్సు సర్వీసు ప్రారంభిస్తామని తెలిపారు.



వినతిపత్రం సమర్పిస్తున్న వై.భీమ్‌రెడ్డి

మంత్రి పెద్దిరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాల్‌ను కరువు మండలాల జాబితాలో చేర్చాలి

మంత్రి పెద్దిరెడ్డికి ఎమ్మెల్యే కాపు విజ్ఞప్తి

రాయదుర్గం : బొమ్మనహాల్‌ను కరువు మండలాల జాబితాలో చేర్చాలని గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ గౌతమికి, ఆ తర్వాత డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్‌కి ఫోన్ చేసి బొమ్మనహాల్‌ను కరువు మండలాల జాబితాలో చేర్చడానికి చర్యలు తీసుకోవాలని సూచించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ బొమ్మనహాల్ మండల రైతులు ఆందోళన చెందవద్దని, అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

జైళ్ల శాఖ పెట్రోల్ బంక్ ప్రారంభం

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న జైళ్ల శాఖ ఎస్పీ కె.చెన్నారావు

రాయదుర్గం : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును గురువారం జైళ్ల శాఖ ఎస్పీ కె.చెన్నారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇది వరకూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం, పెనుకొండలో పెట్రోల్ బంకులు నిర్వహిస్తుండగా ఇటీవల కదిరిలో నేడు రాయదుర్గంలో పెట్రోల్ బంకులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బంకుల్లో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన పెట్రోలు, డీజిల్ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో శాఖ డీఎస్పీ అనిల్‌కు మార్, డిప్యూటీ జైలర్ ధనుంజయనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం

సమావేశం నిర్వహించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరప్రసాద్

రాయదుర్గం : ఎన్నికల జాబితాపై గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరప్ర సాద్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమావేశంలో తహశీల్దార్ ఓబులేసు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

రాయదుర్గం : రాయదుర్గం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు గురువారం కమిషనర్ దివాకర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ముందుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సిపిఎం నాయకులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా తాము సమస్యలు ఎదుర్కొంటున్నా వాటిని పరిష్క రించడంలో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపించారు. ఈ నెల 15వ తేదీ లోగా సమస్యలు పరిష్కరించిన పక్షంలో 16, 17 తేదీల్లో మెరుపు సమ్మె చేస్తున్నట్లు హెచ్చరించారు. అనంతరం 6 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు అన్యాయం

శింగనమల : వైసిపి అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకు గురిచేయడం తగదని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. నాలుగున్నరేళ్ల పాలనలో తప్పుడు కేసులు పెట్టడం తప్ప.. ఏకేసులోనూ ఆధారాలు బయట పెట్టకపోవడం బాధాకరమన్నారు. ఎందుకంటే చంద్రబాబుకు బెయిలు వస్తుందని భావించిన వైసిపి ప్రభుత్వం మద్యం కేసు బనాయించడం చూస్తుంటే వారి అక్రమ కేసులు అర్థం అవుతాయన్నారు. వీటితోపాటు ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగళ్ళు వంటి ఘటనపై కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జీవోలు ఇచ్చిన అప్పటి అధికారి అజేయ కల్లం 'రెడ్డి'ని ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. ప్రస్తుతం టిడిపి నాయకులు జగన్‌రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని టిడిపి నేతలపై పెడుతున్నారన్నారు. బడుగుల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారన్నారు. అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్‌రెడ్డి సాధించిందేమీ లేదు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా టిడిపి పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

ఆటోలో గర్భిణులకు ఉచిత ప్రయాణం

గుత్తి : గర్భిణులు ఆటోలో ఉచితంగా ఆసుపత్రికి ప్రయాణించేందుకు గురువారం గుత్తికి చెందిన ఓ ఆటో డ్రైవరు శ్రీకారం చుట్టారు. పట్టణానికి చెందిన ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా గుత్తి, ఆర్ఎస్‌లోని గర్భిణులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా ప్రయాణం చేయడానికి సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా గర్భిణులు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని తిరిగి ఇంటికి చేర్చేవరకూ ఉచితంగా సేవలు చేయనున్నట్లు నజీర్ తెలిపారు. ఆటో కోసం సెల్..77029 85362ను సంప్రదించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని కసాపురం గ్రామ సమీపంలో గురువారం గుర్తు తెలియని శవం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దాదాపు 20 రోజుల క్రితం మృతిచెంది 40 ఏళ్ల వయసు కలిగిన మగ శవం ఉన్నట్లు తెలిపారు. పరిసరాల ఆధారంగా పరిశీలిస్తే మధ్యలో క్రిమి సంహారకముందు తాగి మరణించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఉదయం అటుగా వెళ్లిన పశువుల కాపరులు కుళ్లిన శవాన్ని చూసి 100కి కాల్ కాల్ చేసినట్లు చెప్పారు. వెంటనేకసాపురం స్టేషన్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం గుర్తు పట్టడానికి వీలులేకుండా అస్తిపంజరం ఉన్నట్లు వివరించారు. మృతుడు ధరించిన దుస్తులు మినహా ఏ వివరాలూ లభ్యం కాలేదన్నారు. ఈమేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

సబ్సిడీ బియ్యం పట్టివేత

కళ్యాణదుర్గం : పేదలకు పంపిణీ చేయాల్సిన సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా గురువారం పట్టణంలోని టి.సర్కిల్‌లో విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. లారీలో 147.5 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో విజిలెన్స్ అధికారులు ఫణీంద్రరెడ్డి, రాజశేఖర్ స్థానిక సిఎస్‌డిటి సుబ్రమణ్యంతో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. పక్క రాష్ట్రంలో ఎక్కువ ధరకు అమ్మేందుకు రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు నిందితులు మధుబాబు, రాజశేఖర్, నాగభూషణరెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

అనంతపురం క్రైం : స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన తోట వెంకటరమణ నుంచి కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు 4వ పట్టణ సీఐ ప్రతాపరెడ్డి తెలిపారు. వివరాల మేరకు స్థానిక సోమనాథనగర్ వద్ద వెంకటరమణను తనిఖీ చేయగా అతని వద్ద 90 ఎంఎల్ బెంగళూరు విస్కీ 600 పాకెట్లు, 8 పీఎం రేర్ బ్లెండెడ్ ఇండియా విస్కీ 14 పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థిని మిస్సింగ్

పుట్లూరు : మండల కేంద్రంలోని కెజిబివి హాస్టల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం (బైపిసి) చదువుతున్న కె.ఇందుజా కనిపించకుండా పోయినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ హనుమంతు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి రూరల్ మండలం పెద్దపొలమడకు చెందిన కె.వెంకటరమణ కుమార్తె ఇందుజా కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతోంది. అయితే గురువారం ఉదయం 5.45 గంటలకు ఎవరికీ చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్లినట్లు హాస్టల్ ఉపాధ్యాయులు తమకు సమాచారం అందించారన్నారు. వారి సమాచారంతో వెంటనే పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తల్లి హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

తాడిపత్రిలో ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

సిఐ నరేంద్రరెడ్డిని సస్పెండ్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడిపత్రి

గార్లదిన్నె మండలం కల్లూరులో దళితులతోపాటు సిపిఎం నాయకులపై అనుచితంగా ప్రవర్తించిన సిఐ నరేంద్రరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతూ గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో బుధవారం తెల్లవారుజామునే పేదల ఇళ్లు, గుడిసెలను రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించారన్నారు. ఈ ఘటనను అడ్డుకోబోయిన సిపిఎం నాయకులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతోపాటు సిఐ అనుచితంగా ప్రవర్తించాడన్నారు. దళితులపై దౌర్జన్యం చేస్తూ అక్కడున్న సిపిఎం నాయకులను సిఐ దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే సీఐపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూరి, భాస్కర్‌రెడ్డి, కెవిపిఎస్ నగర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, భవన నిర్మాణ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, చేనేత సంఘం అధ్యక్షుడు చౌడయ్య, స్వచ్ఛభారత్ మండల అధ్యక్షుడు శ్రీరాములు, పూసల సంఘం సాయి, మధు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : సిపిఎం నాయకుల పట్ల అనుచితంగా వ్యవహరించిన సిఐ నరేందర్‌రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండలం కల్లూరులో పేదల గుడిసెలను సిఐ పోలీసు బలగాలు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి దౌర్జనంగా కూల్చి వేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గుడిసెల తొలగింపును అడ్డుకోవడానికి వెళ్లిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ పట్ల సిఐ అనుచితంగా ప్రవర్తించడం తగదన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సిఐని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

కళ్యాణదుర్గం : పేదల గుడిసెలు తొలగించి కులం పేరుతో దూషించిన ఇటుకలపల్లి సిఐ సురేంద్రరెడ్డిని వెంటనే విధులను నుంచి సస్పెండ్ చేయాలని సిపిఎం నాయకులు అచ్యుత్‌ప్రసాద్ ఓ ప్రకటనలో విడుదల డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండలం కల్లూరులో కోర్టు ఆదేశాలను ధిక్కరించి 150 మంది గిరిజనులు, దళితు లు, పేదల గుడిసెలను జెసిబితో దౌర్జన్యంగా తొలగించి రోడ్డున పడేశారని మండిపడ్డారు. సిఐ అధికార పక్షం నాయకులకు కొమ్ముకాస్తూ వారిని నిర్దాక్షిణ్యంగా అక్కడి నుంచి గెంటేయడం హేయమైన చర్య అన్నారు. ప్రశ్నించేందుకు వెళ్లిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్, తదితరుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు. సిఐని వెంటనే ఉన్నతాధికారులు సస్పెండ్ చేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఎంపిపి నిధులతో రోడ్డు పనులు

ఉరవకొండ : ఎంపిపి నిధులతో విడపనకల్ మండలం పొలికి గ్రామ పంచాయతీలో రోడ్డు పనులు ప్రారంభించినట్లు వైసిపి నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్డు వేయాలని స్థానికులు విన్నవించగా స్పందించిన ఆయన ఎంపిపి నిధులతో గ్రావెల్ రోడ్డు పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగమ్మ, నాయకులు గాజుల చిన్న వెంకటేష్, వరదారెడ్డి, గాజుల పెద్ద వెంకటేష్, దేవేంద్ర, మల్లయ్యస్వామి, అంగడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం

అనంతపురం : సాయి ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక బళ్లా కన్వెన్షన్ హాల్లో 108 మంది దంపతులకు సామూహికంగా షష్టిపూర్తి కార్యక్రమం నిర్వహించారు. అంతకుమునుపు ప్రాత్ఃకాలం నుంచి షష్టిపూర్తి దంపతులు మంగళ స్నానం చేసిన అనంతరం గోపూజ, రుద్రాభిషేకం, వెంకటేశ్వరస్వామి, సీతారాములు, శివపార్వతుల కళ్యాణం చేశారు. తర్వాత రుద్రహోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన గోవింద పీఠం గోవర్ధనం వెంకటాచార్యులు, పురంధర నారాయణస్వామి, లోకేష్, తదితరులు పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ్ సాయికుమార్, మాతృమూర్తి రుక్మిణి రూ.1.5లక్షలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం విజిలెన్స్ ఎస్పీ మునిరామయ్య, లలిత కళా పరిషత్ కార్యదర్శి పద్మజ, దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, బళ్లా కన్వెన్షన్ యజమానులు బళ్లా సురేష్, బళ్లా పల్లవి తదితరులు పాల్గొన్నారు.